ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి

నేడు బాబు పర్యటన

చంద్రబాబు రెండో రోజు పర్యటన ఈ విధంగా సాగనుంది. ఉదయం 11.30 గంటలకు రాయదుర్గంలోని పీజీ కళాశాల వద్ద నుంచి బయలుదేరి 12.30 గంటలకు కౌకుంట్లకు చేరుకుంటారు. అక్కడ పయ్యావుల కేశవ్ కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయలుదేరి కళ్యాణదుర్గం పయనమవుతారు. సాయంత్రం 4.15 గంటలకు కళ్యాణదుర్గంలోని వాల్మీకి సర్కిల్‌కు చేరుకుంటారు. అక్కడ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తారు. అనంతరం టీ సర్కిల్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పాల్గొన్నారు. రాత్రి అక్కడే బస చేస్తారు.

నాలుగు నెలలకే.. ఎస్పీ బదిలీ..!

◆ కె.శ్రీనివాసరావు స్థానంలో అన్బురాజన్ నియామకం ◆ కారణలేమిటన్నదే సర్వత్రా చర్చ ?

నూతన ఎస్పీ అన్బురాజన్

బదిలీ ఎస్పీ కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నాలుగు నెలలు తిరగక్కుండానే అనంతపురం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావును ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 25వ తేదీన ఆయన అనంతపురం జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. ఇంకా ఆయన ఈ జిల్లా పరిస్థితులపై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకునేలోపై బదిలీ అయ్యారు. ఏ కారణాలతో ఆయన్ను ఇంత త్వరగా బదిలీ చేసారారన్న దానిపై సర్వత్రా చర్చ సాగుతోంది. వచ్చిన ఈ తక్కువ సమయంలో ఆయన మొదటి సొంత శాఖపైనే దృష్టి సారించినట్టు కనిపించారు. సిబ్బందిని చక్కబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు వచ్చే అవకాశాలూ ఉన్న సమయంలో ఎక్కడా ఎటువంటి సమస్య జిల్లాలో తలెత్తకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా సిబ్బందితో పనిచేయించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు కనిపించారు. ఇంకా అంత పెద్దగా రాజకీయపరంగానూ ఇబ్బందులు కల్పించిన దాఖలాలు లేవు. ఈ ఆలోపే కె.శ్రీనివాసరావును ప్రభుత్వం బదిలీ చేసింది. విశాఖపట్నం డిప్యూటీ కమిషర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)గా నియమిస్తూ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో కడప జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న అన్బురాజన్‌ను అనంతపురం జిల్లా ఎస్పీగా నియమించింది.

అన్బురాజన్ కోసమే కె.శ్రీనివాసర్‌రావును మార్చారా..!

కడప జిల్లా ఎస్పీగానున్న కెకెఎన్ అన్బురాజన్‌కు నాలుగు ఏళ్లలో పదవీకాలం పూర్తవుతోంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన్ను కడప జిల్లా ఎస్పీగా నియమించారు. ఆయన అక్కడ 2019 అక్టోబర్ 12వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. నాలుగేళ్ల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఆయన అక్కడి నుంచి బదిలీ వచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈయన్ను అనంతపురం జిల్లా ఎస్పీగా బదిలీ చేసి ఉంటుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా తమిళనాడుకు చెందిన కెకెఎన్.అన్బురాజన్ 2011కు సంబంధించిన ఐపిఎస్ అధికారి. మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం ఎంటెక్ పూర్తి చేసిన అన్బురాజన్ కొంతకాలం టిసిఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఆ తరువాత సివిల్స్‌కు ప్రిపేర్ అయి ఐపిఎస్ అయ్యారు. 2011 బ్యాచ్‌లో ఐపిఎస్ పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. మొదట గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. చిత్తూరు అదనపు ఎస్పీగానూ, తూర్పుగోదావరి అదనపు ఎస్పీగానూ పనిచేశారు. 2013 నుంచి 2017 వరకు కడప అదనపు ఎస్పీగానూ, పనిచేశారు. 2018లో తిరుపతి అర్బన్ ఎస్పీగా పనిచేశారు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికాంరలోకి వచ్చాక కడప ఎస్పీగా 2019 అక్టోబరులో వచ్చారు. అప్పటి నుంచి అక్కడే పనిచేస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనంతపురం ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన సర్వీసులో అత్యధికం రాయలసీమ జిల్లాల్లోనే పనిచేసినందుకు ఇక్కడి పరిస్థితులపై పూర్తి స్థాయి అవగాహనుండనుంది.

డిఆర్ఒ గాయత్రీదేవి బదిలీ

కొత్త డిఆర్ఒగా రాజశేఖర్ నియామకం

అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారిణి గాయాత్రీదేవిని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె స్థానంలో చిత్తూరు డిఆర్ఒ రాజశేఖర్‌ను ఇక్కడ నియమించారు. గాయత్రీదేవి చాలాకాలంగా జిల్లాలోనే పనిచేస్తున్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగానూ అనంతరం ఇక్కడే జిల్లా రెవెన్యూ అధికారిగానూ పనిచేస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఈమెను జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎస్‌బిలో తాత్కాలికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

◆ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు..
◆ సైకో జగన్ పోతేనే రాష్ట్ర భవిష్యత్
◆ అధికారంలోకి వచ్చేది టిడిపినే
◆ 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ' యాత్రలో చంద్రబాబు
◆ రాయదుర్గంలో సాగిన మొదటి రోజు పర్యటన

రైతుకు అండగా ఉంటా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, రాయదుర్గం

తీవ్రమైన కరువు పరిస్థితుల్లోనున్న రైతాంగానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హామీనిచ్చారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ' యాత్ర మంగళవారం అనంతపురం జిల్లాలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు జిల్లాలో జరిగే ఈ యాత్రలో చంద్రబాబు పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం విమానంలో బళ్లారి చేరుకున్న చంద్రబాబు అక్కడ కమ్మ జనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఓబుళాపురం చెక్‌పోస్టు మీదుగా అనంతపురం జిల్లాలోకి ప్రవేశించారు. పల్లేపల్లి వద్ద వర్షాభావంతో దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతోనూ మాట్లాడారు. వర్షాభావంతో వేరుశనగ పంట ఏ మాత్రం వచ్చే అవకాశం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పంట దెబ్బతిన్నా బీమా సరిగా రావడం లేదు. పురుగు మందులు, ఎరువుల ధరలు పెరిగిపోయాయని చంద్రబాబు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు. అనంతరం సాయంత్రం రాయదుర్గం పట్టణంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అంతేకాకుండా స్థానికంగానున్న సమస్యలను ఎత్తిచూపారు. భైరవానితిప్ప ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాంతానికి నీరివ్వాలని ఆనాడు తెలుగుదేశం పార్టీ రూ.907 కోట్లతో పనులు చేపడితే దీన్నిఈ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అదే విధంగా ఉంతకల్లు రిజర్వాయర్ నిలిపివేసారని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే వీటిని తప్పకుండా పూర్తి చేస్తామని హామీనిచ్చారు. పంటలు ఎండిపోతే తాము అధికారంలోనున్న సమయంలో బీమా,ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీనే ఎత్తివేసిందన్నారు. ఉచిత బీమా పేరుతో రైతులకు పరిహారం సక్రమంగా అందకుండా చేస్తోందన్నారు. బీమా విధానంలో మార్పులు తీసుకొస్తామని హామీనిచ్చారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఇక్కడున్న నేతలు కూడా ఇసుక, మైనింగ్ అన్నింటిలోనూ దోచుకుంటున్నారని ఆరోపించారు. వేదవతి నదిలో ఇసుక ఉన్న ఇక్కడి ప్రజలకు దొరకడం లేదని తెలిపారు. బళ్లారి, బెంగళూరులో ఇక్కడి ఇసుక దొరుకుతోందన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సైకో పాలన వలన రాష్ట్రం అధోగతి పాలైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల మయం చేసారని ఆరోపించారు. మద్యం నియంత్రించే ఎన్నికల్లో ఓటు అడుగుతామని ప్రతిపక్షంలో ఉండగా చెప్పారని గుర్తు చేశారు. నియంత్రించకపోగా మద్యం అమ్మకాలపై రూ.14 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. జాబ్ క్యాలెండర్ అని ప్రకటించి ఉద్యోగ భర్తీ చేయేలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని మోయలేనంతగా ఈ ప్రభుత్వం వేస్తోందన్నారు. సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని అన్నది కూడా లేకుండా చేసారని మండిపడ్డారు. పోలవరంను పూర్తిగా నాశనం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో ఏర్పడబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో టిడిపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే రాయదుర్గం నియోజకవర్గం, రాయలసీమను అపర శ్రీకష్ణదేవరాయల వలె చంద్రబాబు నాయుడు అన్ని రంగాల్లోనూ అభివద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పరిటాల సునీత, బికె.పార్ధసారథి, పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఆలం నరసానాయుడు పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

కార్మికులకు న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలోని గురునానక్ పరిశ్రమలో తొలగించిన కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ రాము, తూమకుంట పారిశ్రామిక కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయాలని చేస్తున్న దీక్షకు సిఐటియు తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తూమకుంట పారిశ్రామిక వాడలో గురునానక్ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. పరిశ్రమలో 23 మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. సంవత్సరాలు గడిచిన ఇంక్రిమెంట్ ఇవ్వలేదని, ఇంక్రిమెంట్ ఇవ్వాలని అడగడంతో ఎటువంటి ముందోస్తు సమారం ఇవ్వకుండా ఉన్నఫళంగా పరిశ్రమను యాజమాన్యం మూసి వేసిందన్నారు. 10 సంవత్సరాలు పని చేసిన కార్మికుందరికి చట్టప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కరించే వరకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మధు, కార్మికులు రవిశంకర్, చాంద్ బాషా, శ్రీనివాసులు, చంద్ర, సతీష్, రమేష్, ముజీబ్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సర్వేపై అఖిలపక్ష సమావేశం

పుట్టపర్తి రూరల్: ఓటరు మార్పులు, చేర్పుల జాబితా తయారు కోసం ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబందనల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి భాగ్యరేఖ అన్ని పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఓటరు జాబితా పరిశీలన, సర్వే గురించి క్షేత్రస్థాయిలో బిఎల్ఒలు సర్వే నిర్వహించిన వాటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. వాటికి సంబంధించిన వివరాల పొరపాట్లు ఏవైనా వుంటే వారం రోజుల్లోగా తెలియజేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో జనసేన బొగ్గరం శ్రీనివాసులు, గ్రంధి దివాకర్ సిపిఎం గంగాధర్, బిజెపి భాస్కర్ రెడ్డి, వైసిపి రంగారెడ్డి, టిడిపి విజయ్ కుమార్, సిపిఐ నాయకులతో పాటు తహశీల్దార్ నవీన్ కుమార్, డిటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యల నివారణపై అవగాహన

పుట్టపర్తి రూరల్ : రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టిన పిల్లలలో వచ్చే అనారోగ్య సమస్యలు వాటి నివారణ పద్ధతులపై స్థానిక స్త్రీశక్తి భవన్‌లో 3 రోజులు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్‌వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో వచ్చే సమస్యలు, పుట్టుక లోపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి చిన్న పిల్లల డాక్టర్ ప్రేమ్ కుమార్, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ నాగరాజు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంచారజాతి పిల్లలకు ఆధార్ నమోదు

కొత్తచెరువు : గ్రామ సమీపంలోనే గుడారాల్లో నివసిస్తున్న సంచార జాతి పిల్లలకు ఆధార్ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 46 మంది పిల్లలకు తహశీల్దార్ రామాంజనేయరెడ్డి బర్త్ సర్టిఫికెట్లు అందజేయడంతో వారికి ఆధార్ సెంటర్లో ఈ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆధార్ కార్డు వచ్చిన వెంటనే పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో విఆర్ఒలు శ్రీనివాసులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

పేదల సమస్యలపై పాదయాత్ర చేస్తాం

◆ ఇళ్ల పట్టాలు, పట్టాదారుపాసుపుస్తకాలు ఇవ్వాలి ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

ఇళ్ల పట్టాలు, పట్టాదారుపాసు పుస్తకాల విషయంలో అధికారులు, ఎమ్మెల్యే స్పందించకుంటే పేదలతో కలిసి సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఇళ్లు లేని పేదలు, రొద్దం మండలం కోగిర, కంబాలపల్లి, శ్యాపురం గ్రామాలకు చెందిన భూములు లేని నిరుపేద రైతులతో కలిసి మంగళవారం నాడు పట్టణంలో నిరసన తెలిపారు. పట్టణ పురవీధుల నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు తమ సమస్యలను పరిష్కారించాలని సంబంధిత తహశీల్దార్, సబ్ కలెక్టర్, కలెక్టర్‌లకు అర్జీలు సమర్పించారన్నారు. ఇంతవరకు పేదల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పెనుకొండలో ప్రభుత్వ స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, వారికి అక్కడ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాల విషయంపై గతకొన్ని నెలలుగా అనేక రూపాల్లో శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, పేదల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రొద్దం మండలం కోగిర గ్రామ రెవెన్యూ పొలం సర్వే నంబర్లు 666 – 669లో 800 ఎకరాల్లో ఆయా గ్రామాలకు చెందిన పేద రైతులు సాగులో ఉన్నారని చెప్పారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రస్తుత భూ పంపిణీలో అసైన్మెంట్‌కు ప్రతిపాదిస్తూ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరారు. రొద్దం మండలం కోగిర, శాపురం, కంబాలపల్లి గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, బలహీన వర్గాల భూమిలేని నిరుపేద కుటుంబాలు దాదాపు 250 మంది 800 ఎకరాల ప్రభుత్వ భూమిని రాళ్లు, రప్పలు తొలగించి వ్యవసాయానికి అనుకూలంగా మార్చి సాగు చేస్తున్నారన్నారు. వీరందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై అధికారులు, ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పేదలతో కలిసి కలెక్టరేట్ వరకు మహాపాదయాత్రను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓ రమణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, వెంకటరాముడు, సిపిఎం నాయకులు తిప్పన్న, నరసింహాతో పాటు పేదలు పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న విఒఎలు

సమస్యలపై విఒఎల పోరుబాట

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సమస్యల పరిష్కారంపై విలేజ్ అర్గనైజింగ్ సెక్రటరీలు (విఒఎ)లు పోరుబాట పట్టారు. ఉద్యోగభద్రత కల్పించాలని, మెర్జ్ ఇతర నిర్ణయాలను ఆపాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తి డిఆర్‌డిఎ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్ మాట్లాడుతూ విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితిని జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితి విధించడం వల్ల దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న విఒఎలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వారు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం చేయడంలో వీళ్ల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. గ్రామ సమైక్యలో కలపాలన్న నిర్ణయం ఆపాలన్నారు. వివోఏలకు నష్టం లేకుండా ఎక్కువ సంఘాలు ఉన్న వివోఏ నుంచి తక్కువ సంఘాలున్న వివోఎలకు సర్దుబాటు చేయాలన్నారు. ఇతర ప్రభుత్వ సేవలు కూడా నిర్వహిస్తున్న వీరికి కేవలం 8 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని, ఇది ఏమాత్రం సరికాదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. వయస్సు పైపడి అనారోగ్యం ఉన్నవారి కుటుంబంలో ఒకరికి విఒఎలుగా అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివోఎల యూనియన్ జిల్లా నాయకులు రవీంద్ర, హనుమంతు రాయుడు, నాగేంద్ర, నరసింహులు, రంగనాథ్, సుజాత, అనసూయ, ప్రమీల, సురేఖ, కీర్తి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

విపత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టరేట్ లో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విపత్తులు, అకాల వర్షాలు ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర పరిస్థితులలో తగు సేవలు అందించడానికి ఈ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందన్నారు. ఏదైనా విపత్తు ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు ల్యాండ్ ఫోన్ నెంబరు 08555 292432 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చున్నారు.

జెసిఎస్ ఇన్‌ఛార్జులకు సన్మానం

కదిరి టౌన్ : వైసిపి చేపట్టిన జిపిఎస్ సచివాలయ కన్వీనర్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి జెపిఎస్ ఇన్‌ఛార్జులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిష్టానం నిర్దేశించిన లక్ష్యాలను త్వర్తిగతిన పూర్తి చేసి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. కదిరి రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిన సందర్భంగా జెసిఎస్ ఇన్‌ఛార్జుల కృషిని అభినందించి వారిని సన్మానించారు.

పకడ్బందీగా రీసర్వే

హిందూపురం : ఓటరు జాబితాలో చేర్పులు...మార్పులపై వచ్చిన ధరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు క్షుణ్ణంగా ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల అధికారి చేతన్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని పోలింగ్‌కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల వారితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనా సుల్తాన, కమిషనర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఒ నరేంద్ర కుమార్, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తనివ్వొద్దు

హిందూపురం : పురపాలక సంఘ వ్యాప్తంగా నీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధికారులకు సూచించారు. మంగళవారం తన చాంబర్‌లో నీటి విభాగం ఇంజనీర్, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పురపాలక సంఘంలో 38 వార్డుల్లో ఎక్కడ నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య ఉన్నా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, ఎఇ జనార్ధన్, ఫిట్టర్స్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పట్టణంలో పూర్తి దశలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు దాడులను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని పలు దుకాణాలపై ఆకస్మిక దాడులను నిర్వహించారు. ఈసందర్భంగా 15 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని విక్రియస్తున్న వారికి రూ.3వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్ బాషా, శ్యాంసన్ , కేశవ, మేస్త్రీలు, సచివాలయ. శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ వ్యాప్తంగా ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గుత్తేదారులను ఆదేశించారు. మంగళవారం పురపాలక సంఘంలో 35వ వార్డు పరిధిలోని అరవింద నగర్‌లో జరుగుతున్న సిసి రోడ్లు, మురుగు కాలువల పనులను మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణతో కలిసి కమిషనర్ పరిశీలించారు.

పక్కాగా ఓటరు జాబితా సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం కదిరిలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని తొలగించబడిన ఓట్లను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో జరిగిన తొలగింపులను క్షేత్ర స్థాయిలో నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో కలిసి తనిఖీ చేసి ఎఇఆర్ఒలు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కదిరి నియోజకవర్గ పరిధిలోని ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్లెయిమ్‌ల పరిశీలన పరిశీలించారు. 9763 అభ్యంతరాలు, వినతులు వచ్చాయని కదిరి ఆర్డీవో కలెక్టర్‌కు వివరించారు. రెండు చోట్ల నమోదు అయిన, చనిపోయిన, మరొక ప్రాంతానికి తరలిపోయిన, వలస పోయిన తదితర కారణాల వలన తొలగించబడిన ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో ర్యాండమ్ గా కలెక్టర్ పరిశీలించారు. ఎఇఆర్ఒలు సంబంధిత బిఎల్ఒలు అందరూ పని చేయాల్సి ఉంటుందని ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాఘవేంద్ర, తహశీల్దార్ నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో నెట్....... పూర్తిస్థాయిలో ఓటర్ క్షుణ్ణంగా

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే : సిపిఎం

ప్రజాశక్తి - చిలమత్తూరు

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం, వ్యకాసం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో నిరుపేదలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీలో జగనన్న ఇళ్ల స్థలాల కోసం రెండు సంవత్సరాల క్రితం అర్జీ ఇచ్చామన్నారు. అయితే కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దపల్లి దగ్గర లేవుట్ వేసి 200 మందికి స్థలాలు మంజూరు చేశారని చెప్పారు. కాని అది వివాదాస్పద భూమి అని, అది కోర్టులో ఉందని అన్నారు. కేటాయింపు చేసిన స్థలం కోర్టు పరిధిలో ఉందని మరో ప్రాంతంలో ఇస్తామని కూడా చెప్పలేదని విమర్శించారు. ఒక ఇంటిలో 4,5 కుటుంబాలు జీవనం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని మరికొంత మంది బాడుగ ఇళ్లలో బాడుగ కట్టలేక పోతున్నారని అన్నారు. పేదలకు మరో చోట జగనన్న లేవుట్ వేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మి నారాయణ, రామచంద్ర, హనీఫ్, రియాజ్, లబ్దిదారులు నరసింహ మూర్తి, లక్ష్మి నారాయణ, దాదాపీర్, గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

'అరగుండు' కేసులో పది మంది అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం

వివాహేతర సంబంధం విషయంలో అరగుండు కొట్టించిన కేసులో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పదిమందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తమకు జరిగిన అన్యాయంపై హుస్సేన్, షబానా వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం రాత్రి 10 మందిని పట్టణంలోని రహమత్ పురం సర్కిల్‌లో అరెస్టు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాయిబ, షేక్ ఇర్ఫాన్, నసీమా, షేక్ జమీల్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ ఇమాన్, ఖదీర్ అహమద్, షహీనా, తాహెరా, నవాజ్ ఖాన్‌లపై కేసు నమోదు చేసివారిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వాహనం బోల్తా

హిందూపురం : రూరల్ మండలం ఎ వన్ స్టీల్ పరిశ్రమ సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనాలను తరలిస్తున్న టాటా ఎసి వాహనం బోల్తా పడింది. ఈ వాహనంలో హీరోహోండా కంపెనీకి చెందిన 10 నూతన వాహనాలు స్వల్పంగా ధ్వంసం అయ్యాయి.

మరో ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిలమత్తూరు : మండల పరిధిలోని చేనేపల్లి క్రాస్ వద్ద శిర జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. మడకశిర వైపు నుండి బాగేపల్లి వైపు గా టమోటతో వస్తున్న బొలేరా వాహనం బోల్తా పడింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ గణేష్, క్లీనర్ చంద్రశేఖర్‌కు గాయాలు అయ్యాయని చికిత్స నిమిత్తం వీరిని హిందూపురం తరలించామని తెలిపారు. క్షతగాత్రులు అనంతపురం జిల్లా శెట్టూరు మండలానికి చెందిన వారని చెప్పారు.

కర్నాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు : మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీలో అక్రమంగా తరలిస్తున్న 96 కర్నాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మద్యాన్ని సీజ్ చేసి మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన చెప్పారు.

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజానాడి 'ప్రజాశక్తి '

ప్రజాశక్తి మడకశిర

ప్రజాశక్తి దినపత్రిక ప్రజల నాడి అని మండల విద్యాధికారి శ్రీనివాస భాస్కర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన ప్రత్యేక సంచికను మండల విద్యాధికారి పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజాశక్తి దినపత్రికకు రోజురోజు ఆదరణ పెరుగుతోందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచికను రూపొందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చంద్రమోహన్, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి తిమ్మప్ప, పాత్రికేయులు రంగనాథ్, ఎంఆర్‌సి సిబ్బంది గోవింద నాయక్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం

మడకశిర : రొళ్ల మండలం కాలువేపల్లిలో లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయ ఆవరణంలో నిర్మిస్తున్న కళ్యాణమంటపానికి ధర్మవరానికి చెందిన దాత విరాళం అందజేశారు. ధర్మవరానికి చెందిన తరణి కంతి , లక్ష్మీదేవి, వెంకప్ప, కుటుంబ సభ్యులైన జయలక్ష్మి, టి నారాయణస్వామి, రజిని, రమేష్ 400 సిమెంట్ బస్తాలు తమ వంతు సహాయంగా అందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి మడకశిర

తమ సమస్యల పరిష్కారం కోసం శ్రీరామ్ రెడ్డి తాగునీటి కార్మికులు చేపట్టిన దీక్షలు మంగళవారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని కార్మికులు విమర్శించారు. సమస్యలు పరిష్కరించే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. పూట గడపడమే కష్టంగా ఉన్న సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

మైనా స్వామికి సన్మానం

గోరంట్ల: గోరంట్ల మండలానికి చెందిన పూర్వ విద్యార్థి కరావులపల్లి గ్రామానికి చెందిన మైనా స్వామి పరిశోధకుడిగా రచయితగా రాణిస్తున్నాడు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పెన్ననర్ల భవనంలో మైనా స్వామిని ఆనాటి గురువులు రఘురాం రెడ్డి గోవింద్ రెడ్డి కష్ణమూర్తి సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు మహమ్మద్ అలీ, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం వై.కొత్తపల్లి కి చెందిన వైసిపి కార్యకర్త తిరుపాల్ సతీమణి అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. మృతుని కుటుంబసభ్యులకు రూ. 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge: Dharmavaram

I.P.No.18/2016

Between:

Yedla Nagendra Achari and another ...Petitioners

And

B.Bala Naganna and others ...Resondents

NOTICE TO RESPONDENT NO.55,56, & 58

R55: Baggiri Bayapa Reddy S/o Rama Krishna Reddy Gommalla Kunta Village, Bathala Palli Mandal, Sri Sathya Sai Dist.

R56:K.Madhava Achari S/o Govinda Achari, R/at Venkatagiri Palyam, Village, Penukonda Mandal, Sri Sathya Sai Dist.

R58:P.Bramhaiah S/o P.Lakshmayya R/at Gannevari Palli colony, Siva Durga Hotel Side, Tadipatri Village & Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 08-09-2023 వ తేదిన ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

పి.లక్ష్మినారాయణ, అడ్వకేట్
ధర్మవరం, సెల్:9848106576

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజావేదికకార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

ప్రజాశక్తి మడకశిర

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మండలం పరిధిలోని బుళ్ల సముద్రం పంచాయతీలో చంద్రబాబు బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారంటీ ప్రజావేదికను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారంటీ లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరుతుందన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, ఇలా అనేక సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ, క్లస్టర్ ఇన్‌ఛార్జి కల్లుమర్రి నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీసెల్ జయ కుమార్, మాజీ వైస్‌ఎంపీపీ గోపాలప్ప, కృష్ణమూర్తి, వైబి హళ్లి రవీంద్రా రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, విశ్రాంత ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ మల్లికార్జున, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రఘురామ్, బుల్లసముద్రం మాజీ సర్పంచి జైపాల్, యూనిట్ ఇన్‌ఛార్జి నాగేంద్ర, బూత్ ఇన్‌ఛార్జి నగేష్, మారుతి, నారాయణ గౌడ, బుల్లాసముద్రం సీనియర్ నాయకులు బాలక్రిష్ణ, కరియన్న, హనుమంత, గంగప్ప, నరసప్ప, రంగప్ప, మల్లెగౌడ, అశ్వర్థప్ప, సోమశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గుండుమల తిప్పేస్వామి, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో మునిసిపాలిటీ పరిధిలో వడ్రపాళ్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, యూనిట్ తిమ్మరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి పోలీసులు సహకరించాలి

ప్రజాశక్తి-హిందూపురం

వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో కేసుల పరిష్కారానికి పోలీసులు సహకరించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎడిఎం కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ కు సంబంధించి పరిష్కారమయ్యే కేసుల వివరాలపై డిఎస్పీ, సిఐలతో చర్చించారు. కోర్టుకు సంబంధించి ఐ ఓ అధికారులు సక్రమంగా హాజరు కావడం లేదని, సమన్లు, నాన్ వెలబుల్ వారెంట్లను సక్రమంగా పోలీసులు జారీ చేయలేకపోతున్నారని, తదితర అంశాలపై న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సమావేశంలో ఏపీపీ నగేష్, సిఐలు ఈరన్న, శ్రీనివాసులు, ఎస్ఐ హారున్‌బాషా, లోక్ అదాలత్ శారద, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సగరులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-హిందూపురం

సగరులు, ఉప్పరులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలని సగర సాధికారిత టిడిపి రాష్ట్ర కన్వీనర్ జంపవీర శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు, ఆటోనగర్ భగీరథ సర్కిల్‌లో సగర ఉప్పర సంక్షేమ సంఘం అధ్వర్యంలో మంగళవారం భగీరథ విగ్రహ 6వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథుని విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సగర ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు డిఇ. రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజనప్ప, అమర్నాథ్, సగర సాధికారతర పార్లమెంట్ కన్వీనర్ వెంకటనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణ, గోపికలు, యశోద వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు ఉట్టి కొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నంద కుమార్, ఎఒ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, పాఠశాల సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎలు శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాంచజన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఎల్ఆర్‌జి పాఠశాలలో... శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను రూరల్ మండలం కిరికెర వద్ద ఉన్నా ఎల్ఆర్‌జి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషాదారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌తో పాటు మండలంలోని నాగలూరు వద్దగల రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, రాధా వేషధారణలతో అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్లు రూపారాజాకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని రెచ్చ గొడుతున్న కేంద్రం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి, కదిరి టౌన్

బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చ గొడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. దేశాన్ని రక్షించు కోవాలని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుండి విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు జాత మంగళవారం కదిరికి చేరుకుంది. ఈ బస్సు యాత్ర కు ఘనంగా స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ భాష,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ రామచంద్రయ్య, ఈశ్వరయ్య,ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని, చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు.

ధర్మవరం టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప విమర్శించారు. రాష్ట్రాన్నిరక్షించండి..దేశాన్నికాపాడం టూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర మంగళవారం ధర్మవరానికి చేరుకుంది. అక్కడ దుర్గమ్మగుడి వద్ద గల ఓ ఫంక్షన్‌హల్‌లో చేనేత కార్మికుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లాలో చేనేతలు అధికంగా ఉన్నారన్నారు. ఒకప్పుడు ధర్మవరంలో పేరొందిన చేనేత రంగం నేడు ప్రభుత్వాల నిర్వాహకం వల్ల కుదేలయిందని మండిపడ్డారు. ధర్మవరం అంటే చేనేత పట్టుచీరలే గుర్తుకు వస్తాయన్నారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సత్యనారాయణమూర్తి, జగదీశ్, రామచంద్ర, రామాంజినేయులు, వేమయ్యయాదవ్, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు పునాదులు గురువులు

ముదిగుబ్బలో నిర్వహించిన ఉపాధ్యాయదినోత్సవంలో ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి - పుట్టపర్తిరూరల్

దేశ భవిష్యత్తుకు, భావితరాలకు బలమైన పునాదులు వేసేది గురువులే అని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు తెలిపారు. మంగళవారం ఉదయం మంగళకర ప్రాంగణంలోని ఆడిటోరియంలోగురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి . అరుణ్ బాబు హాజరు కాగా, జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, ఆర్‌డిఒ భాగ్యరేఖ, ఎంపీపీ ఏవి రమణారెడ్డి, సర్పంచి లక్ష్మీ నరసమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంగళకర ట్రస్ట్ చైర్మన్ సురేష్ కుమార్, పుట్టపర్తి ఎంఇఒ ఖాదర్ వలీ, యనమనపల్లి స్కూల్ అసిస్టెంట్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ఉత్సవాన్ని నిర్వహించారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని పివిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ పివి. నాయుడు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ, శ్రీ చైతన్య పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తలమర్ల వంగంపల్లి పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు వెంకటేశు, గోపీ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో జిల్లా కలెక్టర్ డీఈవో చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నీలకంఠాపురం పాఠశాల ఉపాధ్యాయులను మాజీ మంత్రి రఘువీరారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని మండల విద్యాశాఖఅధికారి కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయదినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీవో సరస్వతి, ఎంఇఒ లక్ష్మీదేవి శేషాచలం పాల్గొన్నారు.

ముదిగుబ్బ : గురు పూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన అవార్డు గ్రహీతలను సన్మానించారు. అవార్డు గ్రహీతలు పి అరుణ దేవి, డి.అనురాధ , టి. సంగీత, డి. వెంకట నాయుడు, ఈ. నాగేంద్ర గౌడ్, ఎం గోవర్ధన్, టి. నారాయణస్వామి, ఆర్. అంజన రెడ్డిని సన్మానించారు.

బుక్కపట్నం : ప్రభుత్వ విద్య జిల్లా శిక్షణ కేంద్రం , ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రభుత్వ జిల్లా శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ మునయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర ప్రసాద్, నాగరాజు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : న్యాయవాద వత్తి లో సీనియర్లను గౌరవిస్తూ వారి సూచనలను పాటిస్తూ నైపుణ్యం పెంచుకోవడానికి నిరంతర అభ్యసనం పాటిస్తే వికాసం ముంగిట ఉంటుందని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ అన్నారు. మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో గురుపూజోత్సవం పురస్కరించుకొని సీనియర్ న్యాయవాదులను గురువులుగా పాటిస్తూ ఉత్సవం నిర్వహించారు. జూనియర్ న్యాయవాదులు పుట్టపర్తి పెనుకొండ కు చెందిన సీనియర్ న్యాయవాదులను సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి రాకేష్‌ను జూనియర్ న్యాయవాదులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ బార్ అధ్యక్షులు నాగరాజు, పుట్టపర్తి అధ్యక్షులు గంగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు వెంకటరమణప్ప, ముదిగుబ్బ శ్రీనివాసులు, ఎజిపి భాస్కర్ రెడ్డి, ఎండి ఆసిఫ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

కదిరి టౌన్ : పట్టణంలోని సెయింట్ మేరీ స్కూల్, నారాయణ పాఠశాలల వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మెర్సి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయలను సన్మానించారు. నారాయణ పాఠశాలలలో డీన్ రమేష్ బాబు, సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి హరిత, హరిత తదితరులు పాల్గొన్నారు

రొద్దం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆయా పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఆర్. మరువపల్లిలో ఉన్న కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ నాగరత్నమ్మను స్థానిక పాత్రికేయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, అరుణ, విజయలక్ష్మి, రాధా శోభా, భాగ్యలక్ష్మి, శాంతమ్మ, వెంకటనాగేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కొత్తపేట ఉషోదయ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ చాందాబాషా, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని శ్రీసత్యసాయి కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదిశేష రెడ్డి, కళాశాల ఏవో కేశవయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి గ్లోబల్ జైన్ పాఠశాలల్లో... పట్టణంలోని ప్రగతి,గోబల్ జైన్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ యు.శ్రీనివాసులు, డైరెక్టర్లు సాయి శ్రీధర్, సాయి, సృజన, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుజన చైతన్య వేదిక అద్వర్యంలో.... పట్టణంలోని ఆర్ అండ్ అతిథిగృహం వద్ద మంగళవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది ఎం . శివరామకృష్ణ నేతత్వంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ. వెంకటేశులు, రవి, సోమందేపల్లి సూరి, కౌన్సిలర్ శేషాద్రి, మారుతీ, నరసింహులు, రామాంజనేయులు, కదిరిప్ప, గంగప్ప తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో షా సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ సంస్థ, ఎం క్యూ ఏ గ్లోబల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ డీఎస్పీ హుస్సేన్ పీరా, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను ప్రతి ఉపాధ్యాయుడు బోధించితే విద్యార్థులు మంచి భవిష్యత్తుకు మార్గదర్శకులు ఇచ్చిన వారు అవుతారని ఆర్డీవో తిప్పేనాయక్, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. గురుపూజోత్సవంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి-1. రాజేశ్వరి దేవి, మండల విద్యాశాఖ అధికారి-2 గోపాల్ నాయక్ సమక్షంలో ధర్మవరం మండలం, మునిసిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఆర్డీవో, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎంఈఓ ల చేతుల మీదుగా పదిమంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎంఇఒకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం : విద్యార్థులను జ్ఞానం వైపు నడిపించి వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన భాధ్యత గురువులపైనే ఉందనిపాంచజన్య పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాంచజన్య పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులందరికీ విద్యార్థుల చేతుల మీదుగా జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నందకుమార్, ఎఒ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, పాఠశాల సూపరిటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎలు శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో...

ఎపి ఆగ్రోస్ చైర్మేన్ నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. వివిధ కళాశాలల ప్రిన్సిపల్, ఆధ్యాపకులు, ఉపాధ్యాయులను సన్మానించి, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీకళాశాల ప్రిన్సిపల్ వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్‌జి పాఠశాలలో.... రూరల్ మండల పరిధిలోని ఎల్ఆర్‌జి పాఠశాలలో హెచ్ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రసాద్ గురుపూజోత్సవం ప్రాదాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.